● ఆశీర్వాదం..

తన పుట్టిన రోజును పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ శనివారం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలిముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు పూలబొకె అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. - దుండిగల్

మృతురాలి పార్థివ దేహం ఆసుపత్రికి అప్పగింత

విజయలక్ష్మి(ఫైల్)

దుండిగల్, అక్టోబర్ 5 : నగరంలోని మియాపూర్, మదీనాగూడకు చెందిన సింగమనేని విజయలక్ష్మి(70) అనే వృద్ధురాలు శుక్రవారం అనారోగ్యంతో మరణించింది. అయితే పార్థివదేహాన్ని అందరిలా దహనం చేయకుండా భవిష్యత్ తరాలకు పరిశోధన నిమిత్తం బాచుపల్లి మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్(మామ్స్) కాలేజీకి శనివారం దానం చేశారు. మరణించిన తరవాత శరీరాన్ని పూడ్చడం, దహనం చేసే దానికన్నా వైద్య కళాశాలకు ఇవ్వడం ద్వారా ఎంతో మంది వైద్య విద్యార్థులకు ఉపయోగపడుతుందని, అందుకే ఇటువంటి సముచిత నిర్ణయం తీసుకున్నామని మృతురాలి భర్త హన్మంతరావు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్‌లు వారిని అభినందించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ–ఐఎన్‌టీఎస్‌సీ శనివారం బస్ భవన్ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. కార్యక్రమంలో సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్, రాజిరెడ్డి, అబ్రహం, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)

కేసీఆర్ డబుల్ ఇండ్లే మాకు దిక్కు

సీఎం రేవంత్‌పై మూసీ బాధితుల కన్నెర్ర

కేసీఆర్ డబుల్ ఇండ్లనే నిర్వాసితులకు కేటాయిస్తూ కాలర్ ఎగిరేస్తున్న సర్కార్

ఆ ఇండ్లు లేకపోతే మమ్మల్నీ రోడ్డున పడేసేవాళ్లా?

శంకర్‌నగర్‌లో కూల్చిన ఇండ్లు

'సీఎం రేవంత్ రెడ్డి..డబుల్ బెడ్ రూంలు ఇవ్వడం కంటే ప్రత్యామ్నాయం ఏముంటుంది? అంటూ గొప్పగా చెప్పకుంటున్నాడు. ఆ ఇండ్లు ఆయన కట్టించిండా?.. అవి కేసీఆర్ కట్టించిన ఇండ్లు. మా బతుకులను ఆగం జేసిన రేవంత్.. సీఎంగా మాకు ఏ భరోసానివ్వలేదు. రూ.25వేల పారితోషికం కూడా వట్టి బూటకమే. ఆపత్కాలంలో ఉపయోగపడని డబ్బులు ఎందుకు? .. రోడ్డున పడ్డప్పుడే కొందరి విలువ తెలుస్తుంది. కేసీఆర్ సారూ పేదోళ్ల కోసం నిర్మించిన ఆ ఇండ్లే మాకు ఇప్పుడు దిక్కయ్యాయి. అవే లేకపోతే మమ్మల్నీ ఏం చేసేవారో.'.. ఇది మూసీ నిర్వాసితుల కన్నీటి గాథ..

సిటీబ్యూరో/సైదాబాద్/, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ) : రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకుంటూ కూర్చొన్నాడు... సరిగ్గా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా రోమ్ చక్రవర్తిలానే ప్రవర్తిస్తున్నాడు.. మూసీ ఓ వైపు భగభగమండుతుంటే ఆ బాధితులకు ఉపశమనం కల్పించే విధానాలు చేపట్టకుండా ఒంటెద్దు పోకడతో కూల్చివేతలు తప్పవు అంటూ మరోమారు మూసీనిర్వాసితుల్లో భయాందోళనలు నింపారు. ఓవైపు గూడు కోల్పోయి రోడ్డున పడ్డ మూసీ బతుకులు అడుగుతున్న ప్రశ్నలకు.. రేవంత్ సర్కార్ వద్ద జవాబు లేదు. ఎక్కడికక్కడ కుటుంబాలన్నీ ఛిన్నాభిన్నమవుతుంటే సాంత్వన చేకూర్చే విధానాలు లేవు. విసిరేసినట్టుగా ఉమ్మడి కుటుంబాలు చెల్లాచెదురవుతుంటే ఆ మూసీ హృదయాలను బలంగా నిలబెట్టే బాధ్యతా లేదు. కన్నీళ్లతో అడుగుతున్న మూసీ నిర్వాసితుల ప్రతీ ప్రశ్నను దాటవేస్తూ.. కూల్చివేతలు ఏదో బ్రహ్మ పనిలా అనుభూతి చెందుతున్న రేవంత్.. పేదోళ్ల గూడును భూస్థాపితం చేస్తున్నారు. సీఎం అనాలోచిత విధానాలపై మూసీ నిర్వాసితులు భగ్గుమంటున్నారు. మూసీ నిర్వాసితులకు సీఎం ఎలాటి అభయం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు కోల్పోయాం..మరి ఏం చేశాడు? అంటూ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ ప్రత్యామ్నాయంగా డబుల్ బెడ్ రూం అంటున్నాడు. అది ఎవ్వరు కట్టించారు? రేవంత్ కట్టించిండా? కేసీఆర్ కట్టించిన ఇండ్లే ఇప్పుడు మాకు దిక్కయ్యాయి.. కదా అని ఘంటాపథంగా చెబుతున్నారు. మా బతుకు ఆధారం కూల్చేసిన రేవంత్ సర్కార్ బాగుపడదని శాపనార్థాలు పెట్టారు.

ఆపత్కాలంలో అండగా..!

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు మూసీ రివర్ డెవలప్‌మెంట్‌లో నిర్వాసితులకు వరంగా మారాయి. రూ.29.41 కోట్ల వ్యయంతో నిర్మించిన 288 ఇండ్లలో 2021 ఆగస్టు 28న అనాటి మంత్రి కేటీఆర్ 141 లబ్ధిదారులకు ఇండ్ల తాళం చెవులను అందజేయగా, మిగిలిన 147 ఇండ్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం శంకర్‌నగర్, మూసానగర్ నిర్వాసితులకు కేటాయించింది. కేసీఆర్ ముందు చూపుతో నిర్మించడంతో తమకు ఎంతోగాను ఉపయోగపడ్డాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సిద్ధంగా లేకుంటే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని అంటున్నారు.

సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది

మూసీ నిర్వాసితులకు మేమే డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టించి సొంతంగా పంచుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది. ఇప్పుడు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఉండటంతో ఇక్కడికి తీసుకొచ్చి వదిలి పెట్టారు. ఇవే ఇండ్లు లేకుంటే మా పరిస్థితి ఏంత దారుణంగా ఉండేనో ఉహించుకుంటేనే భయమేస్తుంది. సాఫీగా కొనసాగుతున్న మా బతుకులను ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో అగం చేసింది. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ఉహించలేదు. **- మహ్మద్ ఖలీల్, బాధితుడు**

కేసీఆర్ నిర్మించిన ఇండ్లే కేటాయించారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటి ప్రభుత్వం ఇచ్చింది. ఒక్క ఇల్లు కూడా నిర్మించకపోయినా కొత్తగా కట్టించినట్లుగా ప్రచారం జరుగుతుంది. కేటీఆర్ ఇక్కడ వారికి ఇవ్వగా మిగిలిపోయిన ఇండ్లు మాకు ఇచ్చారు. అందులోనే మేం ఉంటున్నాం. పనులను చేసుకోవడానికి బయటకు వెళ్లడానికి చాలా బాధ పడుతున్నాం. **-షరీఫా బీ, బాధితురాలు**

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాక చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

కాకకు ఘన నివాళి..

కేంద్ర మాజీ మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో, డీజీపీ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాక చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, చీఫ్ పీఆర్వో మహమ్మద్ ముర్తుజా అలీ, ఏఎంసీ రమణ, ఉద్యోగులు పాల్గొన్నారు. ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఎండీ అశోక్‌రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, సంస్థ డైరెక్టర్లు సుదర్శన్, విజయరావు, స్వామి, సీజీఎం చంద్రజ్యోతి, జీఎం సురేశ్, డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏడీజీ స్వాతిలక్రా, ఏఐజీ రమణకుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **- సిటీబ్యూరో, అక్టోబరు 5 (నమస్తే తెలంగాణ)**

గొడ్డలితో నరికి తండ్రి హత్య

మద్యం తాగి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని చంపేశాడు

పోలీసుల అదుపులో నిందితుడు

రాములు(ఫైల్)

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 5 : ప్రతి రోజూ మద్యం తాగి.. ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తండ్రిని.. కొడుకు గొడ్డలితో నరికి చంపాడు. ఈ సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి, ఇంద్రానగర్ దొడ్డి లోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉండే ఆకుల రాములు(55) ప్రతి రోజూ మద్యం తాగి వచ్చి.. ఇంట్లో ఇబ్బందులకు గురి చేస్తుండడంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఊటుపల్లిలో రాములు కూతురు గౌరమ్మ అత్త ఇంటి వద్ద గొడవ జరిగింది. అప్పటికే కోపంతో ఉన్న రాములు కొడుకు శివ.. గొడ్డలితో తండ్రిని నరికి చంపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, హత్యకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సస్పెండ్

ఘట్‌కేసర్, అక్టోబర్ 5: ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులును రాచకొండ సీపీ శనివారం సస్పెండ్ చేశారు. ఇటీవల ఘట్‌కేసర్‌లో గడ్డం మహేశ్‌ను ముగ్గురు వ్యక్తులు హత్యచేసిన కేసులో ఓ నిందితుడిని తప్పించేందుకు డబ్బులు తీసుకున్నాడన్న ఆరోపణలు రావడంతో సీపీ.. ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు.

కొత్త చట్టాల అమలుపై వర్క్‌షాపు

తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన వర్క్‌షాప్ లో మాట్లాడుతున్న డీజీపీ జితేందర్

బండ్లగూడ, అక్టోబర్ 5 : కొత్త చట్టాల అమలుపై అవగాహన పొందడానికి వర్క్‌షాపులు ఎంతో దోహదపడతాయని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) జితేందర్ అన్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలుపై తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నూతన చట్టాలు జూలై1 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. గడిచిన మూడు నెలలుగా కొత్త చట్టాల పురోగతిని సమీక్షించడం, సవాళ్లను గుర్తించడం కోసం ఒక్క రోజు వర్క్‌షాపును నిర్వహించామన్నారు. అనంతరం పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ మాట్లాడుతూ.. తరచుగా ఇలాంటి వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా చట్టాలపై అవగాహన పెరుగుతుందన్నారు. చట్టాన్ని అమలు చేయడంలో న్యాయకత్వ పాత్ర, కొత్త చట్టాలు సంక్లిష్టంగా ఉంటాయని, వాటికి తగిన శిక్షణ లేకుండా అమలు చేయడం సవాలుగా ఉంటుందన్నారు. నూతన చట్టాల అమలులో తమ బృందాలకు సమర్థవంతమైన మార్గనిర్దేశం చేసేందుకు మంచి నిర్వాహకులు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడీ శిఖా గోయల్, రాజస్థాన్ మాజీ డీజీపీ డీసీ జైన్, డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి, సంజయ్‌కుమార్‌జైన్, స్టిఫెన్ రవీంద్ర, అవినాష్ మహంతి, తరుణ్‌జోషి, తదితర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ మహం మాంత్రికుడు

★ కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

DASARA OFFER

★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

OLD AGE HOME

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

PLOT FOR SALE

★ నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★ దసరా స్పెషల్ ఆఫర్... శ్రీశైలం మెయిన్ రోడ్‌లో కందుకూర్ టౌన్‌లో HMDA ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ, పోచారం దగ్గర HMDA ఓపెన్ ప్లాట్లు, ఆలేరు మెయిన్ రోడ్‌లో వీకెండ్ హోమ్స్ ప్లాట్లు కలవు. 7095344396. NT-335076

★ Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★ Urgent Sale Offer: HMDA Final Approval Layout 1275 Sq.yard Plot for Sale just 9,000/- Per Sq.yard (Fixed Rate) @ Shadnager. Bank Loan Available. Suitable for Function Hall and Farm House. Serious Buyers can Contact: 8074553789 / 9000665825. NT-98678

PLOT FOR SALE

★★ గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★ Ramanthapur, Indiranagar Plot for Sale N/F, 20 Feet Road, 540 Sq.yards Size: 43' x 114', 60K per Sq. Neg. 9949143453. NT-98653

★ విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాములు, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720. NT-336725-All

FARM LAND FOR SALE

★ NSP ఫామ్ ల్యాండ్ 800/- రూ. గజం 8,45,000/- రూ. 1064 గజాలు తీసుకుంటే 12 సం॥లకు ఒక కోటి రూ. వస్తుంది. సంప్రదించండి: 9014561287. NT-98609

FLAT FOR SALE

★ కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకట్రాది థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

★ Moosapet Anjaneya Nagar, Rd.No. 9, GHMC Permission 2 B/R Dlx. E/F: 1080 & N/F: 1000 Sft. for Sale. Ph: 8463940767, 9440382528, 8801307158. NT-334816

FARM HOUSE FOR SALE

★ 1210 Yards, 500 Sft. 1BHK New Farm House, Yadagiri Gutta, Raghunathapuram Village, Lawn, Froot Trees, 43 Lakhs Neg. 9848065117. NT-338781

HOUSE FOR SALE

★ Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808

★ 133.33 Sq.yd. New Independent House for Sale at Bolarum Near VB City & ARK Homes, Sec-bad. Call: 8374603199. NT-338780

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

★ ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్ Sec-bad భువనగిరిలో ప్లాట్లు మార్కెటింగ్ కోసం (M/F), BDO (LIC, VRS, ఫ్రెషర్స్/EXP) P/F టైం కావాలి. నెలకు 1 లక్ష ఆపై సంపాదన. Ph: 9866645031. NT-338854

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

CHANGE OF NAME

★ I, MOHAMMED SHAZIA SAMREEN, D/o. Mohammed Saleem Ali, Born on 24-04-1998, Residing at Door No. 5-6-509, Plot No. 921, SKD Nagar, Vanasthalipuram, Telangana-500 070, have Changed My Name to Md SHAZIA SAMREEN as per My Study Certificates. NT-26265

★ I, KARNAM RAVI S/o. Karnam Venkatesh Rao, R/o. Flat No. 106, Team Abode, Serlingampally. My Fathers Name as KARNAM VENKATESWARLU as per My Passport. But, I want to My Father Name as KARNAM VENKATESH RAO as per Aadhar. NT-334826

★ I, MOHAMMADI NEELOFOUR (Old Name), R/o. H.No. 6-1-141, Flat No. 201, Vani Kutir, Padmarao Nagar, Secunderabad-500 025, Telangana State, have Changed My Name as SHAIK MOHAMMADI NELEOFAR (New Name) for all Records purpose. NT-98672

LOST

★ I, MYSKER TARA BAI, W/o. Late Mysker Balram, R/o. H.No. 3-2-373/1, Chappal Bazar, Kachiguda, Hyd., Telangana, have Lost My Original Sale Deed No. 6336/2009 at SRO-Ibrahimpatnam. If found, pls. Call: 9885627073. NT-PB

INDO AMINES LIMITED

REQUIRES MARKETING EXECUTIVES HAVING EXPERIENCE IN SELLING FINE,SPECIALITY & HOMECARE CHEMICALS WITH B.SC. OR ANY CHEMICAL BACKGROUND FOR HYDERABAD OFFICE

CONTACT:- 8291910166 | 9324848941 admin@indoaminesltd.com

PLOT FOR SALE

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199

LOST

★ I, Smt. SAI LAKSHMI PALUR, W/o. Late P.V. Ravi Kumar, R/o. Flat No. 302, Third Floor, Sri Satya Sai Prem Kuteer, Srinagar Colony, Hyd-500 073, T.S. I Lost My Original Passport Regd. No. U7391819, issued Date: 13-10-2020, while I am travelling from Srinagar Colony to Sri Venkateswara Swamy Temple by Auto. If anybody found, please Contact: 9963207775. NT-333080

★ I, ALLA JHANSI LAKSHMI, W/o. N.Koteswara Rao, Madhura Nagar, Hyderabad-500 038, Lost My Passport No: E3295927, while traveling Near Madhuranagar. If any found, Call: 9848044329. NT-Prasad

పోయినది

★ నేను, జింకల యాదయ్య, తండ్రీ: స్వర్గీయ జింకల జంగయ్య, నివాసం: ఇం.నెం. 8-7-69/77, ఇంద్రప్రస్థ కాలనీ, ఫేస్-II, హస్తినాపురం, సరూర్‌నగర్ (మం), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. పాస్‌పోర్ట్ నెం: E1995079, జారీ చేసిన తేది: 10-05-2002 మరియు ఫైల్ నెం. HYDH000407102 ప్రకారం నా పాస్‌పోర్ట్ 27-04-2019న నేను ఇల్లు మారుతున్నప్పుడు పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి. ఫోన్: 8074409016. NT-338785

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | ఉప్పల్, తార్నాక : 9182777806 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

విశ్రాంత ఉద్యోగులే లక్ష్యంగా..

ఇద్దరు విశ్రాంత ఉద్యోగులకు బురిడీ

రూ. 27,33,794 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): విశ్రాంత ఉద్యోగులే లక్ష్యంగా సైబర్‌నేరగాళ్లు రెచ్చిపోయి దోచుకుంటున్నారు. ఇందులో భాగంగానే వేర్వేరు ఘటనల్లో ఇద్దరు విశ్రాంత ఉద్యోగుల వద్ద నుంచి రూ.27.33లక్షల నగదును కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి గత నెల 25న కేరళలోని కొచ్చి నుంచి ఫెడెక్స్ కొరియర్ ద్వారా యూఎస్ఏలో ఉంటున్న తన కుమారుడికి పార్శిల్ పంపించాడు. అయితే.. అది అతనికి చేరలేదు. కస్టమర్ కేర్ నంబర్ కోసం గూగుల్‌లో వెతకగా..ఏబీసీ డెలివరి కొరియర్‌పేరుతో ఒక నంబర్ లభించింది. వెంటనే ఆ నంబర్‌కు కాల్‌చేయగా అడ్రస్ క్లారిఫికేషన్‌కు సంబంధించి స్పష్టత లేకపోవడంతో పార్శిల్‌ను నిలిపివేసినట్టు సైబర్ నేరగాళ్లు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు కొంత డబ్బు చెల్లించాలని సూచిస్తూ .. ఫోన్–పే ద్వారా చెల్లించాలని చెప్పి బాధితుడి ఖాతా నుంచి రూ.2,33,794 కాజేశారు. మోసపోయానని గుర్తించిన బాధితుడు నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరోకేసులో..: సికింద్రాబాద్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగికి ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి, ఫెడెక్స్ కొరియర్ నుంచి ఎగ్జిక్యూటివ్ మేనేజర్‌గా పరిచయం చేసుకుని.. 'మీరు ఇరాన్‌లోని డా.అర్మాన్ అలీ అనే వ్యక్తికి కొరియర్ ద్వారా పంపిన 20కిలోల డయాబెటిక్ ఔషధంలో 100గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ఉన్నట్లు' చెప్పాడు. దీంతో విశ్రాంత ఉద్యోగి..తాను ఎలాంటి కొరియర్ పంపలేదని చెప్పినా వినకుండా.. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ)అధికారులకు సమాచారం అందించామని, మీపై ఎన్‌సీబీ/ఎయూఎం/2024/624 నంబర్‌తో ఎఫ్ఐఆర్ కూడా నమోదైనట్లు భయబ్రాంతులకు గురిచేశాడు. అంతటితో ఆగకుండా వెంటనే ఎన్‌సీబీ అధికారులతో మాట్లాడాలంటూ మరో నంబర్‌కు వాట్సాప్ వీడియోకాల్ కనెక్ట్ చేశాడు. ఈ వీడియోకాల్‌లో తొలుత ఒక మహిళ లైన్‌లోకి వచ్చి సైబర్‌క్రైమ్ డీసీపీ మాట్లాడుతారు.. కొద్దిసేపు వేచి ఉండాలని సూచించారు. దీంతో బాధిత విశ్రాంత ఉద్యోగి..ఫోన్ లైన్‌లో ఉన్న వ్యక్తులను మీ వివరాలు, గుర్తింపు కార్డులు చూపించాలని అన్నాడు. దీంతో సైబర్ మోసగాళ్లు నకిలీ గుర్తింపు కార్డులు షేర్‌చేసి డిలీట్ చేశారు. అనంతరం పోలీసు డ్రస్‌లో ఉన్న ఒక వ్యక్తి వీడియోకాల్ లైన్‌లోకి వచ్చి విచారణ పేరుతో సేవింగ్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో ఉన్న మొత్తాన్ని తాము సూచించిన బ్యాంక్ ఖాతాల్లో జమచేయాలని దాదారు 6గంటలసేపు తీవ్ర వత్తిడి చేశారు. ఖాతాలను పరిశీలించిన తరవాత డబ్బును తిరిగి మీ ఖాతాల్లోకి వేస్తామని నమ్మించారు. చేసేది లేక బాధితుడు రూ.25లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వేశాడు. ఎంతసేపటికీ తిరిగి తన ఖాతాల్లోకి వేయకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు నగర స